# పుస్తక సమీక్ష

## ఊహా తరంగిణి.. సారంగి




ప్రకృతిలో అణువణువూ అద్భుతమే! ఆ అద్భుతాలు తార సపడ్డప్పుడు స్పందించే హృదయం ఉప్పొంగి పరవశిస్తుంది. ఆ వ్యక్తి భావకవి అయితే.. కవితలు వెల్లువెత్తుతాయి. కథకుడు అయితే.. అందమైన కథ పురుడు పోసుకుంటుంది. రచయిత అయితే.. ఓ కావ్యమే జన్మెత్తుతుంది. ఒక్కో రచయిత మనసూ.. ఒక్కో విషయంపై ప్రతిస్పందిస్తుంటుంది. 'సారంగి' నవల.. రచయిత్రి చుండూరు సీత హృదయాంతరాల్లో పెల్లుబుకిన ఆవేశానికి అక్షర రూపం! రామప్ప గుడి అందాలు చూసిన తర్వాత తనలో నాటుకుపోయిన భావాలను ఊహల పల్లకీలో ఊరేగించారామె! మనిషి సృజనలోంచి పుట్టుకొచ్చిన ఏ శిల్పాలు.. కదలలేవు, మెదలలేవు, పెదవి విప్పి పలుకలేవు. కానీ, రామప్ప కోవెలలో కొలువుదీరిన మదనిక రూపాలు బుర్రను తొలుస్తాయి. ఏ అప్సరకాంతలో శాపవశాన ఈ గుడి కుడ్యాలపై శిల్పాలుగా వెలిశాయన్న భావన కలుగుతుంది. అలాంటి ఓ అప్సరలాంటి శిల్పమే.. రచయిత్రి సీత మనసును తట్టిలేపిందేమో! అందుకే ఈ గుడి నేపథ్యంగా ఓ అందమైన పాత్రను సృష్టించి 'సారంగి' నవలకు శ్రీకారం చుట్టారేమో! రామప్ప గుడి చుట్టూ అల్లుకున్న కథల నుంచి స్ఫూర్తిగా తీసుకొని ఈ కావ్యాన్ని రచించారామె. ఒక్కమాటలో చెప్పాలంటే.. 'సారంగి' రచయిత్రి ఊహా తరంగిణి. సాహసి, సౌందర్యవతి, త్యాగమయి అయిన సారంగిని భూమికగా నాటి రాజుల పాలనని, ఆనాటి ప్రజల జీవన విధానాలను కళ్లకు కట్టారు. సృజనాత్మకతకు స్వేచ్ఛ తోడైతే ఎంత ముచ్చటగా ఉంటుందో ప్రతి సన్నివేశంలోనూ కనిపిస్తుంది.

**సారంగి**
**చుండూరు సీత**

**పేజీలు:** 160, **వెల:** రూ.150
**ప్రతులకు:** సీహెచ్ భార్గవ
**విల్లా నెం:** 117/సీ
బోరంపేట్, హైదరాబాద్– 500043
పాలపిట్ట బుక్స్– 98487 87284

### బుక్ షెల్ఫ్



**రిఫ్లెక్షన్స్**

**రచన:**
నాగవరం బాల్‌రాం
**పేజీలు:** 159;
**ధర:** రూ. 150
**ప్రతులకు:**
**ఫోన్:** 94406 78603
94911 94689




**వేకువలో..**
**చీకటిలో..**

**రచన:**
డా. కె. మీరాబాయి
**పేజీలు:** 274;
**ధర:** రూ. 200
**ప్రతులకు:**
**ఫోన్:** 94908 83299




**పూలహారం**

**రచన:** నామిని
సుబ్రమణ్యం నాయుడు
**పేజీలు:** 80;
**ధర:** రూ. 100
**ప్రతులకు:**
విశాలాంధ్ర బుక్‌హౌస్

## ఘనం..
## పీవీ వనం



### కృష్ణప్రియ కదంబం

ఇది సన్నగా, పొడవుగా పెరుగుతుంది. తొందరగా పెరిగే ఈ చెట్టు సుమారు 150 అడుగుల ఎత్తు వరకు ఎదుగుతుంది. అభిముఖంగా ఉండే కొమ్మలు విశాలంగా వ్యాపించడం వల్ల ఈ చెట్టు గొడుగులా నీడనిస్తుంది. కదంబ పూలు గుండ్రంగా ఉంటాయి. ఇవి బాల్ బాడ్మింటన్ ఆడే బంతిని పోలి ఉంటాయి.

కదంబను అలంకరణ మొక్కగా పెంచుకుంటారు. కదంబ చెట్టుతో కాగితం తయారు చేస్తారు. వీటి ఆకులు పశుగ్రాసంగా ఉపయోగించవచ్చు. కదంబం ఆకులు, పువ్వులు, పండ్లు, బెరడు ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. కదంబ పుష్పం సుగంధాన్ని కలిగి ఉంటుంది. సౌందర్య సాధన కోసం ఈ పువ్వులు ఉపయోగిస్తారు. కదంబ చెట్టులో క్లోరోజెనిక్ ఆసిడ్ వుంటుంది. ఇది కాలేయ జబ్బులను నయం చేయడానికి ఉపయోగపడుతుంది. కదంబ కషాయం.. విరేచనాలను అరికట్టడమే కాకుండా కఫ, వాత, పిత్త దోషాల సమతుల్యతను కాపాడుతుంది.

శ్రీకృష్ణుడికి అత్యంత ప్రీతికరమైన చెట్టు కదంబ. కృష్ణ లీలల్లో అనేక సార్లు కదంబ వృక్ష ప్రస్తావన ఉంది. అందుకే ఈ చెట్టుని 'కృష్ణ ప్రియ' అని కూడా పిలుస్తారు. నవరాత్రుల్లో దుర్గాదేవిని కదంబ పూలతో పూజించడం శ్రేష్ఠం. 'కదంబ వనవాసి' అని అమ్మవారిని కొలుస్తారు. అంటే కదంబ వనంలో అమ్మవారు తిరుగుతుందంటారు. కదంబ పూలను దేవాలయాల్లో అర్చనకే కాకుండా గిరిజన పండుగల్లో కూడా ఉపయోగిస్తారు. అతి పవిత్రమైన ఈ చెట్టుని మీనాక్షి అమ్మవారి ఆలయాల్లో తప్పక నాటుతారు. రైతులు భాద్రపదమాసం, శుద్ధ ఏకాదశి నాడు 'కదంబోత్సవం' జరుపుకుంటారు. కదంబ పూలను ఆకులు కొమ్మలతో పాటు ఇంటికి తెచ్చుకోవడం శుభప్రదమంటారు. కదంబ పూలు, మొక్కలను స్నేహితులకు బహుమతిగానూ ఇస్తారు.

**– ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం

మోహినీ మహల్ ఎక్స్‌పర్మెంట్ జరుగుతున్న బాధితులు ఎంతమందో రుద్ర అసలు డాక్టర్‌కు చెప్పనే లేదు. ఎక్స్‌పర్మెంట్‌ను చేస్తున్న ఆ డాక్టరే రష్యా స్టోరీని చెప్తూ ఏదో యథాలాపంగా ఐదుగురిపై ప్రయోగం చేశారని నాలుక్కరుచుకున్నాడు. కాగా, శత్రుదేశాల వారికోసమే ఆ డాక్టర్ నిరుద్యోగులైన యువకులపై ఈ తరహా క్రూరమైన ప్రయోగానికి ఒడిగట్టినట్టు తర్వాతి విచారణలో తేలింది.